క్లుప్తంగా

ఓటర్ల జాబితాను సక్రమంగా పూర్తి చేయాలి

గిద్దలూరు రూరల్: ఓటర్ల జాబితాలను తప్పులు లేకుండా సక్రమంగా పూర్తి చేయాలని నియోజక వర్గ ఈఆర్‌ఓ ఎం.వెంకటశివరామిరెడ్డి అన్నారు. పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో అర్బన్ పరిధిలోని బీఎల్‌ఓలకు మంగళవారం ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. బీఎల్‌ఓలు నిబద్ధతతో ఓటర్ల జాబితాలు తయారు చేయాలన్నారు. 18 ఏళ్ల వయస్సు పైబడిన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు విలువ గురించి తెలియజేయాలన్నారు. కార్యక్రమంలో తహశీల్దార్ ఎం.అంజనేయరెడ్డి, కమిషనర్ ఈ.వి.రమణబాబు, ఎలక్షన్ డీటీ ఇబ్రహీమ్‌ఖలీల్, టీపీఓ శాంతి, బీఎల్‌ఓలు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

కొమరోలు: మండలంలో నూతన విద్యుత్ లైన్లు వేస్తున్న కారణంగా పలు ప్రాంతాల్లో బుధవారం విద్యుత్ సరఫరా నిలిపేస్తున్నట్లుగా విద్యుత్‌శాఖ ఏఈ శ్రీనివాసులు ఒక ప్రకటనలో తెలిపారు. కొమరోలు, చింతలపల్లె, సూరవారిపల్లె గ్రామ పంచాయతీల్లో బుధవారం ఉదయం గం.8.30 నుంచి 12 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపేస్తున్నామని, విద్యుత్ వినియోగదారులు సిబ్బందికి సహకరించాలన్నారు.

పంచాయతీల పూర్తి సమాచారం సేకరించాలి

బేస్తవారిపేట: ప్రతి పంచాయతీలో అన్ని విభాగాలకు సంబంధించిన పూర్తి సమాచారం సేకరించాలని ఎంపీడీఓ ఏవీ రంగనాయకులు అన్నారు. స్థానిక ఎంపీడీఓ కార్యాలయ సమావేశ హాలులో పంచాయతీ అడ్వాన్స్‌డ్ ఇండెక్స్‌పై పంచాయతీ కార్యదర్శులు, డిజిటల్ అసిస్టెంట్‌లు, ఇంజినీరింగ్ అసిస్టెంట్‌లు, ఏఎన్‌ఎంలకు మంగళవారం నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్నారు. పంచాయతీ ఆదాయ వనరులు, పొలం విస్తీర్ణం, బోర్లు, రైతులు, విద్యార్థులు..పలు అంశాలపై సంబంధిత అధికారుల నుంచి సమగ్ర సమాచారం తీసుకోవాలని సూచించారు.

భక్తి శ్రద్ధలతో సాయిపాదుకల గ్రామోత్సవం

గిద్దలూరు రూరల్: షిర్డీ నుంచి సాయిబాబా పాదుకలు వచ్చిన సందర్భంగా పట్టణంలోని పెద్ద మార్కెట్ వద్ద సాయిబాబా మందిరం నిర్వాహకులు మంగళవారం సాయిపాదుకలను ఎంతో భక్తి శ్రద్ధలతో గ్రామోత్సవం నిర్వహించారు. కోలాటం ప్రదర్శించారు. ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. భక్తులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో సాయిబాబా భక్త బృందం వారు డా.జే.వి.నారాయణ, గౌడ్, హైమ, రమాదేవి,నిర్మలాదేవి, తదితరులు పాల్గొన్నారు.

బాలికలు సమాజంపై అవగాహన కలిగి ఉండాలి

కొమరోలు: బాలికలు సమాజంపై అవగాహన కలిగి ఉండాలని గిద్దలూరు రూరల్ సీఐ రామకోటయ్య తెలిపారు. మండలంలోని రాజుపాలెం కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో గుడ్ టచ్ బ్యాడ్ టచ్, సైబర్ క్రైమ్ అంశాలపై విద్యార్థినులకు మంగళవారం అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న గిద్దలూరు రూరల్ సీఐ రామకోటయ్య మాట్లాడుతూ బాలికలు కొత్త వ్యక్తులను నమ్మవద్దని తెలిపారు. బాలికల పట్ల ఎవరైనా అసభ్యకరంగా, తప్పుగా ప్రవర్తిస్తే తల్లిదండ్రులకు సమాచారం అందించాలన్నారు. ఆపదలో ఉంటే డయల్ 100కు సమాచారం అందించాలన్నారు. సెల్‌ఫోన్లకు వచ్చే ఓటీపీలను కొత్త వ్యక్తులకు చెప్పవద్దని, అపరిచిత వ్యక్తులు పంపించే వెబ్‌సైట్ లింక్స్‌ను డౌన్‌లోడ్ చేయవద్దన్నారు. కార్యక్రమంలో కొమరోలు ఎస్సై నాగరాజు, రాజుపాలెం కేజీబీవీ ప్రిన్సిపాల్ రోజీసులోచన పాల్గొన్నారు.

ఎంపీ చెరువు సర్పంచ్ మృతి

బేస్తవారిపేట: మండలంలోని ఎంపీ చెరువు సర్పంచ్ తాళ్ల అరుణకుమారి (42) మంగళవారం మృతి చెందారు. గర్భాశయంలో గడ్డలు ఉండటంతో రెండు వారాల క్రితం మార్కాపురం ఓ ప్రైవేట్ వైద్యశాలలో ఆపరేషన్ చేయించుకున్నారు. ఇంట్లో ఉన్న సమయంలో ఆరోగ్యం క్షీణించి మృతిచెందారు. మృతురాలికి భర్త శ్రీనివాసరెడ్డి, కుమార్తె ఉన్నారు.

అగ్రిమెంట్ తీసుకుని సాగు చేయాలి

బేస్తవారిపేట: మొక్కజొన్న పంటను విత్తనోత్పత్తి కంపెనీల ప్రతినిధుల నుంచి అగ్రిమెంట్ తీసుకుని సాగు చేయాలని వ్యవసాయాధికారి షేక్ అబ్దుల్ రఫీక్ అన్నారు. మండలంలోని సోమవారిపేట, బేస్తవారిపేటలలో పొలం పిలుస్తోంది కార్యక్రమం మంగళవారం నిర్వహించారు.

పంచాయతీల పురోగతిపై శిక్షణ

పొదిలి రూరల్: సుస్థిర అభివృద్ధితోనే పంచాయతీలు అనుకున్న లక్ష్యాలు సాధిస్తాయని ఎంపీడీఓ శోభన్‌బాబు అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు, డిజిటల్ అసిస్టెంట్లు, ఇంజినీరింగ్ అసిస్టెంట్లు, ఏఎన్‌ఎంలకు శిక్షణ ఇచ్చారు. పంచాయతీల్లో సిబ్బంది పనితీరు మెరుగుపరుచుకోవాలన్నారు.

గుర్తుతెలియని వ్యక్తి మృతి

మార్కాపురం: మార్కాపురం రైల్వేస్టేషన్ ఫ్లైఓవర్ కింద మంగళవారం 50 ఏళ్ల గుర్తుతెలియని వ్యక్తి మృతదేహాన్ని కనుగొన్నట్లు రూరల్ ఎస్సై అంకమరావు తెలిపారు. ఈ నెల 5వ తేదీ నుంచి సదరు వ్యక్తి ఫ్లైఓవర్ కింద ఉండి ఎవరైనా ఇస్తే తింటూ ఉన్నాడని, 7వ తేదీ అర్ధరాత్రి సమయంలో మృతి చెందినట్లు స్థానికులు చెప్పారన్నారు. మృతుని వద్ద పెయిన్ కిల్లర్ ట్యాబ్‌లెట్లు ఉన్నాయని, అనారోగ్యంతో చనిపోయినట్లు పలువురు చెప్పారని పేర్కొన్నారు. మృతదేహాన్ని గుర్తుపట్టిన వారు తనను 91211 02183 సంప్రదించాలని చెప్పారు.

రాజన్న సేవలు చిరస్మరణీయం

- మాజీ ఎమ్మెల్యే, వైఎస్సార్ సీపీ గిద్దలూరు ఇన్‌చార్జ్ కేపీ నాగార్జునరెడ్డి
- వాడవాడలో వైఎస్సార్ జయంతి వేడుకలు

బేస్తవారిపేట: దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి అందించిన సేవలు చిరస్మరణీయమని మాజీ ఎమ్మెల్యే, వైఎస్సార్ సీపీ గిద్దలూరు నియోజకవర్గ ఇన్‌చార్జ్ కేపీ నాగార్జునరెడ్డి అన్నారు. వైఎస్సార్ జయంతి సందర్భంగా బేస్తవారిపేట బస్టాండ్, జంక్షన్, కోనపల్లె అడ్డరోడ్డులోని వైఎస్సార్ విగ్రహాలకు మంగళవారం పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ వైఎస్సార్ పాలనను ఆదర్శంగా తీసుకుని వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమ పాలన అందించారన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ వేగినాటి ఓసూరారెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ ఆవుల శ్రీధర్‌రెడ్డి, జెడ్పీటీసీ బీవీ రాజయ్య, మాజీ ఎంపీపీ వెంకటరాజు, మండల ఉపాధ్యక్షుడు డీ ఖాజామీయా, వైఎస్సార్ సీపీ జిల్లా, మండల నాయకులు వెన్నా భాస్కర్‌రెడ్డి, మల్లెల శేఖర్‌రెడ్డి, ఎంపీటీసీలు బాలరంగయ్య, చిరంజీవి, నాయకులు పీ ఈశ్వరరెడ్డి, షేక్ బషీర్, మాచర్ల వెంకటేశ్వరరెడ్డి, టీవీఎస్‌పీ శర్మ, బొల్లా బాలిరెడ్డి, కొండా రఘునాథరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌పై ఎనలేని అభిమానం

మండలంలోని పూసలపాడు ఎస్సీకాలనీకి చెందిన శేషం ఆగ్నేసమ్మకు దివంగత నేత వైఎస్ రాజశేఖరరెడ్డిపై ఎనలేని అభిమానం. కూలి పనులు చేసుకునే ఆగ్నేసమ్మ వైఎస్సార్ ప్రతి జయంతికి చాక్లెట్లు, స్వీట్స్ పంపిణీ చేసి తన అభిమానాన్ని చాటుకుంటోంది.

ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన మహానేత వైఎస్సార్

కంభం: ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన మహానేత వైఎస్సార్ అని వైఎస్సార్ సీపీ గిద్దలూరు నియోజకవర్గ ఇన్చార్జ్, మాజీ ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి అన్నారు. కంభంలో మంగళవారం నిర్వహించిన వైఎస్సార్ జయంతి వేడుకల్లో ఆయన పాల్గొని మహానేత విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించిన అనంతరం కేక్ కట్ చేశారు. పేద మహిళలకు చీరలు, ప్రభుత్వ వైద్యశాలలో రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ చేగిరెడ్డి తులశమ్మ, రాష్ట్ర మైనారిటీ సెల్ సెక్రటరీ గఫాల్ అలి ఖాన్, మండల పార్టీ అధ్యక్షుడు గొంగటి చెన్నారెడ్డి, చేగిరెడ్డి ఓబుల్‌రెడ్డి, బత్తుల తిరుపాలమ్మ (రజని), మహబూబ్ పీరా, బాష, సబ్బసాని సాంబశివారెడ్డి, పెద్దకోటేశ్వరరావు, గురుమూర్తి, రఫి, ఆనంద్, ఖాసింబి, హుస్సేన్ బాష తదితరులు పాల్గొన్నారు. మండలంలోని అన్ని గ్రామాల్లో వైఎస్సార్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.


బేస్తవారిపేట బస్టాండ్‌లో కేక్‌కట్ చేస్తున్న మాజీ ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి


కంభంలో కేక్ కట్ చేస్తున్న మాజీ ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి

ఘనంగా వైఎస్సార్ జయంతి వేడుకలు

గిద్దలూరు రూరల్: దివంగత నేత వైఎస్సార్ 76వ జయంతి వేడుకలను మంగళవారం మాజీ ఎమ్మెల్యే పిడతల రాంభూపాల్‌రెడ్డి కుమారుడు వైఎస్సార్ సీపీ నాయకుడు పిడతల ప్రవీణ్‌కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో రాచర్ల గేటు సెంటర్‌లోని వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా ప్రవీణ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్క కార్యకర్తకు, నాయకుడికి వైఎస్సార్ సీపీ అండగా నిలుస్తుందన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ కడప లక్ష్మీ, మాజీ ఎంపీపీ కడప వంశీధరరెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు కౌన్సిలర్ మానం బాలిరెడ్డి, ఓబులరావు, గోడి వెంకటేశ్వరరెడ్డి, దేవదాసు, పాలుగుళ్ల నరసింహారెడ్డి, పోలేపల్లె శివ, మత్తయ్య, భాస్కర్ రెడ్డి, క్రిష్టారెడ్డి, వైస్ ఎంపీపీ నోవెల్, కాతా నరసింహారెడ్డి, అర్ధవీడు మాజీ ఎంపీపీ రాజేశ్వరరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

రాచర్లలో..

రాచర్ల: దివంగత సీఎం డాక్టర్ వైఎస్.రాజశేఖర రెడ్డి జయంతి సందర్భంగా రాచర్ల బస్టాండ్ సెంటర్‌లోని వైఎస్సార్ విగ్రహానికి వైఎస్సార్ సీపీ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కేక్ కట్ చేసి, స్వీట్లు పంచిపెట్టారు. కార్యక్రమాల్లో వైఎస్సార్ సీపీ నాయకుడు పిడతల ప్రవీణ్ కుమార్‌రెడ్డి, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ యేలం మురళీకృష్ణ, జెడ్పీటీసీ పగడాల దేవి, శ్రీరంగం, వైస్ ఎంపీపీ చిట్టెం ఎలిశమ్మ, వైఎస్సార్ సీపీ జిల్లా అధికార ప్రతినిధి బైర్ల దేవదాసు, ఎంపీటీసీలు శనిగ అరుణ, తుడిమెళ్ల సుబ్బారాయుడు, పోతిరెడ్డి విమలాదేవి, నందం రవి, మండల కోఆప్షన్ సభ్యుడు డాక్టర్ ఖాదర్‌బాష, అర్ధవీడు మాజీ ఎంపీపీ రాజేశ్వర్‌రెడ్డి, మండల పార్టీ ఉపాధ్యక్షుడు బెల్లం నాగిరెడ్డి, మాజీ ఎంపీటీసీ పెరికె శ్రీనివాసులు, మాజీ సర్పంచులు పాలుగుళ్ల రంగస్వామిరెడ్డి, సాదుల పాపిరెడ్డి, బి.ప్రవీణ్‌కుమార్, వైఎస్సార్ సీపీ నాయకులు పాల్గొన్నారు. అనుమలవీడులో వైఎస్సార్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో సూర స్వామిరంగారెడ్డి, మాజీ మండల కోఆప్షన్ సభ్యుడు పల్నాటి మహబూబ్‌పీరా తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా వైఎస్‌ఆర్ జయంతి వేడుకలు

కొమరోలు: మండలంలో దివంగత ముఖ్యమంత్రి వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి జయంతి వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. కొమరోలులోని రాజన్న భోజనశాలలో వైఎస్‌ఆర్‌సీపీ నేత కామూరి రమణరెడ్డి ఆధ్వర్యంలో జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఎంపీపీ కామూరి అమూల్య వైఎస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీలు కామూరి శ్రీనివాసుల రెడ్డి, వాసుదేవరెడ్డి, గ్రామసర్పంచ్ జయరామ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. కొమరోలులోని వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో జెడ్పీటీసీ సభ్యులు సారె వెంకటనాయుడు వైఎస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యులు షేక్ మౌళాలి, షేక్ సుభాని, తిరుపతిరాజు, తదితరులు పాల్గొన్నారు.


గిద్దలూరులో వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి కేక్ కట్ చేసిన వైఎస్సార్‌సీపీ నాయకులు


రాచర్లలో కేక్‌కట్ చేస్తున్న వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ యేలం మురళీకృష్ణ, నాయకులు


రాచర్లలో వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న పిడతల ప్రవీణ్‌కుమార్ రెడ్డి, పార్టీ నాయకులు


కొమరోలులో వైఎస్‌ఆర్ జయంతి వేడుకల్లో కేక్ కట్ చేస్తున్న ఎంపీపీ కామూరి అమూల్య

అర్ధవీడులో..

అర్ధవీడు: వైఎస్సార్ జయంతి సందర్భంగా అర్ధవీడు బస్టాండ్ సెంటర్‌లో ఉన్న దివంగత వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి మంగళవారం వైఎస్సార్ సీపీ నాయకులు పూలమాలలు వేసి భారీ కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో పార్టీ మండల కన్వీనర్ ఏరువ రంగారెడ్డి పాల్గొన్నారు. పాపినేనిపల్లె, బొల్లుపల్లి, వీరభద్రాపురం, నాగులవరం, మోహిద్దీనుపురం, మండలంలోని అన్ని గ్రామాల్లో అంగరంగ వైభవంగా వైఎస్సార్ జయంతి నిర్వహించారు. కార్యక్రమాల్లో జిల్లా పంచాయతీరాజ్ విభాగం ఉపాధ్యక్షుడు రవికుమార్ యాదవ్, ఎంపీపీ వెంకటరావు, వైస్ ఎంపీపీ చందా సుబ్బారెడ్డి, ఎంపీటీసీ సభ్యులు, గ్రామ సర్పంచులు ఎం.వసంత, ఏ.వెంకటేశ్వర్లు, వెంకటేశ్వరరెడ్డి, రమేష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మహానేతా నిను మరువలేము

మార్కాపురం టౌన్: ప్రజల హృదయాల్లో మహానేత వైఎస్సార్ చిరస్థాయిగా నిలిచిపోయారని మాజీ ఎమ్మెల్యే, వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి అన్నా రాంబాబు అన్నారు. వైఎస్సార్ జయంతిని నియోజకవర్గంలో ఘనంఘా నిర్వహించారు. పట్టణంలోని పాతబస్టాండ్ సెంటర్, తూర్పు వీధిలోని వైఎస్సార్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. తూర్పు వీధి వద్ద ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని అన్నా రాంబాబు ప్రారంభించారు. అన్నా రాంబాబు మాట్లాడుతూ ఆరోగ్యశ్రీ, జలయజ్ఞం, ఫీజు రీయింబర్స్‌మెంట్ లాంటి గొప్ప పథకాలను ప్రవేశపెట్టిన వైఎస్సార్ దేశానికే ఆదర్శంగా మనరాష్ట్రాన్ని తీర్చిదిద్దారన్నారు. జెడ్పీటీసీ నారు బాపన్‌రెడ్డి, మున్సిపల్ మాజీచైర్మన్ చిర్లంచర్ల బాలమురళీకృష్ణ, వైస్ చైర్మన్ అంజమ్మ శ్రీనివాసులు, మండల పార్టీ అధ్యక్షుడు పోరెడ్డి చెంచిరెడ్డి, మాజీ ఎఎంసీ చైర్మన్‌లు గొలమారి శ్రీనివాసరెడ్డి, పీఎల్‌పి యాదవ్, పత్తి రవిచంద్ర, కౌన్సిలర్‌లు డాక్టర్ కనక దుర్గ, సలీమ్, చాటకొండ చంద్ర, ముంగమూరి శ్రీనివాసులు, కొత్త కృష్ణ, బట్టగిరి తిరుపతిరెడ్డి, పత్తి కృష్ణ, కరీంబాషా తదితరులు పాల్గొన్నారు.

పొదిలిరూరల్: పట్టణంలోని పెద్దబస్టాండ్, విశ్వనాథపురం, చిన్న బస్టాండ్, అడ్డరోడ్డు సెంటర్‌లలో వైఎస్సార్ సీపీ రాష్ట్ర కార్యదర్శి కేవీ రమణారెడ్డి, పంచాయతీరాజ్ విభాగం సెక్రటరీ, నగర పంచాయతీ అధ్యక్షుడు సానికొమ్ము శ్రీనివాసరెడ్డి, అంగన్‌వాడీ విభాగం సెక్రటరీ ఉడుముల వరలక్ష్మమ్మ ఆధ్వర్యంలో వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కంభాలపాడు, ఈగలపాడు, కుంచేపల్లి, మాదాలవారిపాలెం గ్రామాల్లో వైఎస్సార్ జయంతి వేడుకలు నిర్వహిచంచారు. గొలమారి చెన్నారెడ్డి, జి.శ్రీనివాసులు, కె నరసింహారావు, కల్లం సుబ్బారెడ్డి, ఉడుముల గురువారెడ్డి, యక్కలి శేషగిరిరావు, రబ్బానీ తదితరులు పాల్గొన్నారు.


కొండారెడ్డిపల్లిలో...


మార్కాపురంలో వైఎస్సార్ విగ్రహం వద్ద మాజీ ఎమ్మెల్యే అన్నా రాంబాబు, నేతలు

కొనకనమిట్ల: మహానేతే వైఎస్ రాజశేఖరరెడ్డి పేదల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని మాజీ ఎమ్మెల్యే అన్నా రాంబాబు అన్నారు. వైఎస్సార్ జయంతి సందర్భంగా కొనకనమిట్ల, పెదారికట్ల, చినారికట్ల జంక్షన్‌లో పార్టీ నాయకులు నిర్వహించిన వేడుకల్లో ఆయన పాల్గొని నివాళులర్పించారు. ఎంపీపీ మోరబోయిన మురళీకృష్ణయాదవ్, వైఎస్ ఎంపీపీ మెట్టు వెంకటరెడ్డి, జెడ్పీటీసీ ఆక్కిదాసరి ఏడుకొండలు, నాయకులు పునుగోటి కొండారెడ్డి, మెట్టు అల్లూరురెడ్డి, యక్కంటి తిరుపతిరెడ్డి, కల్లం దిబ్బారెడ్డి, వేంపాటి తిరుపతిరెడ్డి, పగడాల తిరుపతిరెడ్డి, వేంపాటి పోలిరెడ్డి, పగడాల వెంకటేశ్వరరెడ్డి, పిన్నిక పిచ్చయ్య, ఎస్సీ సెల్ నాయకులు చిరుగూరి కోటేశ్వరరావు, మంచికల కోటేశ్వరరావు, పి.ఇజ్రాయిల్ పాల్గొన్నారు. పాతపాడులో సర్పంచ్ దొంతిరెడ్డి జయమ్మ చినరామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మార్కాపురం: వైఎస్సార్ జయంతిని పురస్కరించుకొని పట్టణ నాయకులు జీజీహెచ్‌లో రోగులకు బ్రెడ్లు, పండ్లు పంపిణీ చేశారు. నాయకులు శేషయ్య, అంజమ్మ శ్రీనివాసులు, సలీమ్, నాలి కొండయ్య, ఉత్తమ్ కుమార్, రఘుపతి శివ, శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు. మండలంలోని వేములకోట, దరిమడుగు, గజ్జలకొండ, పడమటిపల్లె, భూపతిపల్లి గ్రామాల్లో వైఎస్సార్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కార్యక్రమంలో వేములకోట ఎంపీటీసీ వీరయ్య, గ్రామపార్టీ అధ్యక్షుడు జంకె వెంకటనారాయణరెడ్డి, జంకె మోహన్‌రెడ్డి, చెన్నారెడ్డి, దరిమడుగులో మాజీ జెడ్పీటిసి రంగారెడ్డి, గజ్జలకొండలో జైఆంధ్ర సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.


ఉప్పలపాడులో వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న అన్నా రాంబాబు, నేతలు


కొనకనమిట్లలో వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్ననేతలు


పెదారికట్లలో నివాళులర్పిస్తున్న అన్నా రాంబాబు, పార్టీ నాయకులు


పొదిలి పెదబస్టాండ్ సెంటర్‌లో వైఎస్సార్ విగ్రహానికి నివాళులు


తర్లుపాడులో కేక్ కట్ చేస్తున్న నేతలు


వేములకోటలో వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న నేతలు

తర్లుపాడు: వైఎస్సార్ జయంతిని పురస్కరించుకొని స్థానిక బస్టాండ్ సెంటర్‌లోని ఆయన విగ్రహానికి పార్టీ మండల అధ్యక్షుడు మురారి ఆధ్వర్యంలో నివాళులర్పించారు. ఎంపీపీ భూలక్ష్మి రామసుబ్బారెడ్డి, జెడ్పీటీసీ ఇందిర, రాజేంద్రప్రసాద్, టి.రంగారెడ్డి, రామిరెడ్డి, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు. పోతలపాడు, గానుగపెంట, కలుజువ్వలపాడు, తుమ్మలచెరువు, తాడివారిపల్లి, చెన్నారెడ్డిపల్లి, మీర్జపేట పంచాయతీల్లో నివాళులర్పించారు. కొండారెడ్డిపల్లిలో వైఎస్సార్ విగ్రహానికి నాయకులు పాలాభిషేకం చేశారు.

బీఎల్‌ఓలకు శిక్షణ తరగతులు


తర్లుపాడులో బీఎల్‌ఓలకు సర్టిఫికెట్ అందజేస్తున్న సబ్‌కలెక్టర్ త్రివినాగ్

తర్లుపాడు: స్థానిక జెడ్పీ పాఠశాలలో బీఎల్‌ఓలకు మంగళవారం శిక్షణ తరగతులు నిర్వహించారు. కార్యక్రమానికి మార్కాపురం సబ్‌కలెక్టర్ త్రివినాగ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఫారం 6, ఫారం 7, ఫారం 8లను నింపడంపై అవగాహన కల్పించారు. ఎన్నికల విధులు, బీఎల్‌ఓల బాధ్యత గురించి వివరించారు. అనంతరం టెస్టు నిర్వహించి బిఎల్‌ఓలకు సర్టిఫికెట్లను అందచేశారు. తహశీల్దార్ కె.కిశోర్‌కుమార్, బీఎల్‌ఓలు పాల్గొన్నారు.

నాణ్యత ప్రమాణాలకు ప్రాధాన్యత ఇవ్వాలి

గిద్దలూరు రూరల్: నాణ్యత ప్రమాణాలకు ప్రాధాన్యత ఇస్తూ ఆరోగ్యకరమైన భోజనాన్ని అందించాలని స్థానిక కమిషనర్ ఈ.వి.రమణబాబు మంగళవారం పట్టణంలోని అన్నా క్యాంటీన్‌ను ఆకస్మిక తనిఖీ చేసిన సందర్భంగా సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడారు. ఈ సందర్భంగా క్యాంటీన్‌లోని పాత్రలను పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సిబ్బందికి సూచించారు. అనంతరం పట్టణంలోని క్రిష్ణా థియేటర్ సమీపంలోని సగిలేరు సప్‌లెఛానల్ కాలువ, కోటగడ్డ వీధి, అమ్మవారిశాల వీధుల పరిసరాలను ఆయన పరిశీలించారు. ఆయన వెంట శానిటరీ ఇన్‌స్పెక్టర్ సాయి, ఇంజినీరింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

సమ్మెను జయప్రదం చేయండి

కొనకనమిట్ల: కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ఈ నెల 9న చేపట్టనున్న దేశ వ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని సీఐటీయూ నాయకుడు రమేష్ అన్నారు. ఈ మేరకు మంగళవారం సమ్మె నోటీసులతో ఎమ్మార్వో కార్యాలయం వద్ద నిరసన వ్యక్తం చేశారు. అనంతరం ఎంఈఓ నరసింహారావుకు వినతి పత్రం అందజేశారు.

ఉచిత కుట్టు శిక్షణ కేంద్రం ప్రారంభం

మార్కాపురం: పట్టణంలోని ఆర్‌అండ్‌బి గెస్టుహౌస్ వెనుక కుట్టుమిషన్ శిక్షణా కేంద్రాన్ని ప్రారంభించినట్లు జి.లక్ష్మిరెడ్డి తెలిపారు. ఏకల్ గ్రామోధన్ ఫౌండేషన్ నిర్వహిస్తున్న మహిళా సాధికారికత ఆధ్వర్యంలో కుట్టుమిషన్ శిక్షణ ప్రారంభించామని, మూడు నెలల పాటు మహిళలకు ఉచితంగా శిక్షణ ఇస్తామని తెలిపారు. బ్యాచ్‌కు 20 మంది చొప్పున రోజుకు 2 బ్యాచ్‌ల్లోని మహిళలకు ట్రైనర్ హారతి శిక్షణ ఇస్తారని, ఈ అవకాశాన్ని మహిళలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఆర్‌ఎస్‌ఎస్, బీజెపి నాయకులు పాండురంగారెడ్డి, అమర్‌నాథ్‌రెడ్డి, ఉదయ్, శ్రీధర్‌రెడ్డి, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

వేడుకగా శ్రీవారి రథోత్సవం

కొనకనమిట్ల: మండలంలోని వాగుమడుగు పంచాయతీ రేగడపల్లి శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయ వార్షిక వేడుకల్లో భాగంగా సోమవారం రాత్రి శ్రీవారి రథోత్సవం కనులపండువగా సాగింది. శ్రీదేవి, భూదేవి సమేత శ్రీవేంకటేశ్వరస్వామి ఉత్సవమూర్తులను మేళతాళాలు, వేదపండితుల మంత్రోచ్చరణలతో ఉత్సవం నిర్వహించగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని రథోత్సవాన్ని తిలకించారు. ఆలయ కమిటీ నిర్వాహకులు పాతకోట శ్రీనివాసరెడ్డి పర్యవేక్షణలో ఆలయ అర్చకులు విజయ్ కాంత్‌శర్మ శ్రీవారికి విశేష పూజలు చేశారు.

తురిమెళ్లలో డెంగీ అవగాహన ర్యాలీ

కంభం: డెంగీ మాసోత్సవాలను పురస్కరించుకొని మండలంలోని తురిమెళ్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో మంగళవారం వైద్య సిబ్బంది ర్యాలీ చేపట్టారు. పరిసరాలను పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో వైద్యాధికారులు డాక్టర్ యం.రమేష్, డాక్టర్ పర్వీన్, డాక్టర్ సతీష్ బాబు, ఆరోగ్య విస్తరణ అధికారి చంద్రశేఖర్, హెల్త్ అసిస్టెంట్‌లు పాల్గొన్నారు.

సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలి

బేస్తవారిపేట: ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా బుధవారం బేస్తవారిపేటలో జరిగే సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని ఏపీ రైతు సంఘం కార్యదర్శి ఢాకాల పుల్లయ్య, సీపీఐ సహాయ కార్యదర్శి యు జోసఫ్ కోరారు. దేశ వ్యాప్తంగా జరిగే సమ్మెలో 10 కేంద్ర కార్మిక సంఘాలు పాల్గొంటున్నాయని తెలిపారు. 29 కార్మిక చట్టాలను రద్దు చేయడం, 4 లేబర్ కోడ్స్ ఏర్పాటు చేయడంతో కార్మికులకు తీవ్ర నష్టం జరుగుతుందన్నారు.

పారిశుధ్యంపై దృష్టి సారించాలి

కంభం: గ్రామాల్లో పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని ఎంపీడీఓ వీరభద్రాచారి సూచించారు. మండలంలోని హజరత్‌గూడెం పరిధిలో జరుగుతున్న పారిశుధ్య పనులను ఆయన మంగళవారం పరిశీలించారు. అనంతరం హోటల్స్ ను పరిశీలించి వారికి పలు సూచనలు చేశారు.

మార్కాపురంలో వర్షం

మార్కాపురం: మార్కాపురం పట్టణంలో మంగళవారం రాత్రి ఓ మోస్తారు వర్షం కురిసింది. గత 4 రోజులుగా తీవ్రమైన ఎండ, ఉక్కపోతతో అల్లాడిపోతున్న ప్రజలు కురిసిన వర్షానికి ఒక్కసారిగా సేదతీరారు. చల్లని వాతావరణం ఏర్పడటంతో వర్షం తగ్గి చిరుజల్లులు కురిసిన సమయంలో ప్రజలు బయటకు వచ్చారు. కొంత మంది రైతులు పత్తి, కంది, సజ్జ, జొన్న విత్తనాలు సాగుచేశారు. ఓ మోస్తారు వర్షం పడితే తమకు ఉపయోగంగా ఉంటుందని రైతులు భావిస్తున్నారు.


వర్షానికి జలమయమైన ప్రెస్‌క్లబ్ రోడ్డు

12న వైఎస్సార్ సీపీ విస్తృత స్థాయి సమావేశం

మార్కాపురం టౌన్: వైఎస్సార్ సీపీ విస్తృత స్థాయి సమావేశం ఈ నెల 12న స్థానిక విశ్వేశ్వర థియేటర్ పక్కన ఉన్న బి కన్వెన్షన్ హాలులో నిర్వహించనున్నట్లు మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ ఇన్‌చార్జి అన్నా రాంబాబు ఒక ప్రకటనలో తెలిపారు. 10న జరగాల్సిన కార్యక్రమం అనివార్య కారణాలతో 12వ తేదీకి వాయిదా వేశామని, అదేరోజు బాబూ షూరిటీ, మోసం గ్యారంటీ పేరుతో చంద్రబాబు మేనిఫెస్టోను గుర్తుకు తెస్తూ కార్యక్రమాన్ని నిర్వహిస్తామన్నారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు హాజరుకావాలని రాంబాబు కోరారు.